

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# పారదర్శకంగా ఓటర్ల జాబితా నవీకరణ



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త** ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిరంతరంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయ్ కుమార్, టిడిపి రహూల్, వైఎస్ఆర్ సిపి వెంకట శేషయ్య, కాంగ్రెస్ బాలసుధాకర్, బీఎస్పీ శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.

# సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 15425 క్యూసెక్కుల వంతనవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.493టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 250, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం99.828మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి



- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- బారాషహీద్ దర్గా ప్రాంగణంలో స్వచ్ఛత హి సేవ
- పరిసరాలను శుభ్రం చేసిన కలెక్టర్, కమిషనర్, ఉద్యోగులు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త** స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి సంకల్పంగా మారాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, మున్సిపల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. దర్గా ప్రాంగణమంతా కలియ తిరుగుతూ చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను శుభ్రం చేసిన కలెక్టర్ ప్రతిఒక్కరిలో స్వచ్ఛభారత్ స్ఫూర్తి నింపారు. స్వర్ణాల చెరువు ప్రాంతంలో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారంలో ఒకరోజు ఒక గంటసేపు మన పరిసరాలను ప్రతిఒక్కరూ శుభ్రం చేసుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. కేవలం మన ఇల్లు శుభ్రంగా ఉండడమే కాదు మన చుట్టూ ఉన్న పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం మనందరి కర్తవ్యంగా ఉద్బోధించారు. స్వచ్ఛత అనే మన మనసులో నుంచి రావాలని, ప్రతిఒక్కరూ సంకల్పంతో ముందడుగు వేస్తే స్వచ్ఛభారత్ సాకారమవుతుందన్నారు. పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతున్న బారాషహీద్ దర్గాలో పారిశుద్ధ్య నిర్వహణకు మున్సిపల్ కార్పొరేషన్ ఒక యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రజలందరూ కూడా దర్గాను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సమాజహితం కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు, ఎన్‌సిసి విద్యార్థులు కూడా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఆఫీసును పరిశీలించిన కమిషనర్ వై. ఓ.నందన్



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కార్యాలయంలోని 4 అంతస్తులలో అన్ని విభాగాలను గురువారం తనిఖీ చేశారు. వివిధ విభాగాలలో జరుగుతున్న విధులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని గదులకు అవసరమైన మేరకు మరమ్మత్తు పనులను చేపట్టాలని, విద్యుత్ స్విచ్చు, ఫ్యాన్లు, సామాగ్రి అవసరమైన మేరకు రేపేర్లు చేయించాలని సూచించారు. విభాగాలవారిగా నిర్దేశించిన సేవలను సమయంలోపు పూర్తిచేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఐదవ అంతస్తులో ఏర్పాటుచేసిన సోలార్ రూఫ్ టాప్ పనితీరును ఏ.ఈ అర్పిత ను అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యే మాపై అక్రమ కేసులు పెట్టడం తప్ప ఏమి సాధించారు



**కావలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త** కావలి ఎమ్మె ల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి మాపై అక్రమ కేసులు పెట్టడం తప్ప నియోజకవర్గంలో ఏమి సాధించారో చెప్పాలని కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కోరారు. గురువారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల తనపై అక్రమ కేసులను పెట్టడం జరిగిందని ఎవరు ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని తెలియజేశారు.తాను 32 రోజులు ప్రజలకు అందుబాటులో లేని సమయంలో తన కుటుంబానికి అండగా నిలిచిన ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జిల్లా నాయకులకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గాలిలో 31 వేల మెజారిటీతో గెలిచానని చెప్పుకునే కావలి ఎమ్మెల్యే గత పాలకులు తెచ్చిన పనులు కాకుండా కావలి నియోజకవర్గానికి ఏమి చేశాడో చెప్పాలన్నారు. ఎటు చూసినా మైనింగ్ మాఫియా, గ్రావెల్ మాఫియా, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, రేషన్ బియ్యం మాఫియాలు తప్ప ఆయన సాధించింది ఎమి లేదన్నారు. ఇదేనా కావలికి కాపుకాయడం అంటే అని ప్రశ్నించారు. మీరు చేసిన అక్రమాలు భయట పడుతాయేమోనని అక్రమ కెసులు పెట్టడం జరుగుతుందని, అక్రమ కేసులు పెట్టడంలో చూపించే శ్రద్ధ కావలి నియోజకవర్గం అభివృద్ధిపై చూపించాలని కోరారు. అలాకాని పక్షంలో మీరు చేస్తున్న దోపిడీని 70 ఎం ఎం సినిమా చూపించడం జరుగుతుందన్నారు.పోలీస్ డిపార్ట్‌మెంట్ పక్షపాతం లేకుండా సరైన మార్గంలో వెళ్లాలన్నారు. అలాకాని పక్షంలోఎవరిని వదిలిపెట్టేది లేదన్నారు. నాపై అటెమ్ప్ట్ మర్డర్ కేసు పెట్టడం ఓజి సినిమాలాగా వుందని ఎమ్మెల్యే వద్ద వున్న ఒక డైరెక్టర్ సరిగా తీయలేదని అందువల్లే సినిమా ఫ్లాప్ అయిందన్నారు. నామీద ఎమ్మెల్యే కేసు పెట్టడం కావలి నియోజకవర్గ ప్రజలకు బాగా అర్థమయిందని, నా మీద కేసు పెట్టడం అంటే బస్మాసురిడి లాగా అయన నెత్తి మీద ఆయన చేతులు పెట్టుకోవడమే అన్నారు. మనీస్కీం ద్వారా ఎవరైతే నష్టపోయారో వారందరికి న్యాయం చేయకుండా మనీస్కీం యజమానిని పది రోజులు ఎమ్మెల్యే ఇంట్లో పెట్టుకోని అతని వద్ద ఎమ్మెల్యే రూ.100 కోట్లు, డిఎస్పీ,సిఐ కోంత దోపిడీ చేసి ఈ కేసును తెలంగాణాకు అప్పగించారన్నారు.

❖ దీనిపై ప్రశ్నిస్తే ఈ విధంగా అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. మాపై చిన్నా చితక కేసుల పెట్టడం లేదని307 అది చాలక పోతే అట్రాసిటి కేసలు పెట్టడం జరుగుతుందని తెలియజేశారు. త్వరలో సమగ్రంగా తన కళ్యాణ మండపం నందు 70 ఎం ఎం స్క్రీన్‌లో ప్రలకు అన్ని పార్టీల ప్రజా ప్రతినిదులకు, అన్ని వర్గాల వారిని పిలిపించి సినిమా చూపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, బోగోలు మండల అధ్యక్షులు వీర రఘు మరియు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

# జీఎస్టీ ప్రతిఫలాలను ప్రజలకు అందించండి

- వ్యాపారులకు టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి సూచన
- ఎంపీ వేమిరెడ్డి ఆదేశాలతో నాలుగో రోజు అవగాహన కార్యక్రమం
- ప్రజలకు జీఎస్టీ 2.0 ద్వారా ప్రయోజనాలు



**నెల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త -వైద్యం** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రతిఫలాలను వ్యాపారులు సామాన్య ప్రజలకు అందించాలని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి సూచించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన జీఎస్టీ 2.0 కార్యక్రమంపై అవగాహన నాలుగో రోజుకు చేరుకుంది. గురువారం నెల్లూఉ సిటీ పరిధిలోని పెద్ద బజారు సెంటర్‌లో స్థానిక వ్యాపారులకు, ప్రజలకు, దుకాణదారులకు జెస్టీ 2.0 ద్వారా కలిగే లబ్దిని వివరించారు. జీఎస్టీ అమలుపై స్థానికులకు ఉన్న అపోహలను తొలగించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు తెచ్చి పేద, మధ్య తరగతి ప్రజలపై ధరల భారం తగ్గించిందన్నారు. నిత్యం ఇళ్లలో ఉపయోగించే వస్తువులపై కేంద్రం పన్నులు లేకుండా చేసిందన్నారు. అటు ప్రజలపై భారం తగ్గిస్తూనే.. ఉత్తమ సేవలు అందిస్తూ జీవన ప్రమాణాలు పెంచుతోందని అన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన పన్నులను రోడ్లు, రైల్వేలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం ఖర్చు చేస్తోందని చెప్పారు. జీఎస్టీ ద్వారా దాదాపు 2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి వస్తుందని కేంద్రం అంచనా వేసిందని, దీని ద్వారా నగదు చలామని పెరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. తమను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారని చెప్పారు. అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి నారాయణ సహకారంతో నెల్లూరు సిటీతో పాటు జిల్లా అభివృద్ధి దిశగా పయనిస్తోందని వివరించారు. జీఎస్టీ ద్వారా కలుగుతున్న లబ్ధిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలకు తమ మద్దతు ఇలాగే కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో 42,43 డివిజన్ల క్లస్టర్ ఇన్‌చార్జి ఎండీ జాఫర్ షరీఫ్, 43 డివిజన్ టీడీపీ అధ్యక్షులు షేక్ జమీర్, టీడీపీ మైనార్టీ నాయకులు న్యామతుల్లా, సయ్యద్ నౌషాద్, షేక్ ఫజల్ అహమద్, సయ్యద్ ముజహర్, డేవిడ్ జాన్, మహిలా క్లస్టర్ ఇన్‌చార్జి గౌసున్నిసా, సుబహాని, ఖాదర్ భాష, వినయ్, కుక్క ప్రభాకర్, ఝాన్సీ, జవాద్‌లతో పాటు బొందిలి కార్పొరేషన్ మాజీ రాష్ట్ర చైర్మన్ కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాద్రి నిలయ వసతి భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**కోవూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** తిరుమలలో పీఏసీ5 ను ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు ఎఐ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభోత్సవం చేసిన ఉపరాష్ట్రపతి, సీఎం పాల్గొన్న టీటీడీ బోర్డు మెంబర్, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సిపి రాధాకృష్ణన్‌కి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గార్లతో కలిసి ఆలయ మహాద్వారం వద్ద ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం అత్యాధునిక వసతులతో నిర్మించిన వెంకటాద్రి నిలయం ప్రారంభోత్సవంలో కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ సభ్యురాలు అయిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ముందస్తు బుకింగ్ లేకున్నా భక్తులకు వసతి కల్పించేలా రూ.102 కోట్లతో నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. ఇందులో ఒకేసారి 4 వేల మందికి ఉచిత వసతి సౌకర్యం కల్పించవచ్చు. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24 గంటలూ వేడి నీటి సదుపాయం ఇందులో ఉన్నాయి. ఒకేసారి 80 మంది తలనీలాల సమర్పణకు వీలుగా కల్యాణకట్ట ఏర్పాటు చేశారు. ఒకేసారి 1400 మంది భోజనానికి వీలుగా రెండు డైనింగ్ హాళ్లు ఏర్పాటు చేయగా.. వసతి గృహం బుకింగ్ కౌంటర్లను ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించనివారి కొళాయి కనెక్షన్లను తొలగించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ ఇంజనీరింగ్ రెవిన్యూ సిబ్బందితో వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్ నోటీసులు అందుకుని, బకాయిలు చెల్లించని బకాయిదారుల కొళాయి కనెక్షన్లను తొలగించవలసినదిగా కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థకు సంబంధించి కొళాయి పన్ను డిమాండ్ రూ.41 కోట్లకు గాను ఇప్పటివరకు కేవలం రూ.5 కోట్లు మాత్రమే వసూళ్లు చేశారని, ఇంకా రూ.36 కోట్లు కొళాయి బకాయిలు ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 13న నేషనల్ లోక్ అదాలత్ కోర్టు జరుగుతుందని కమిషనర్ సిబ్బందికి తెలియజేశారు. పై సమీక్ష సమావేశంలో కమిషనర్ అమెనిటీస్, అసిస్టెంట్ ఇంజనీర్ల వారీగా వారి పరిధిలోని బకాయిల వివరాలను విచారించి, ప్రతిరోజు ఎంతమంది బకాయిదారుల ఇళ్లకు వసూళ్ల నిమిత్తం తిరుగుతున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి ఆమీనిటి కార్యదర్శికి వారి సచివాలయ పరిధిలో ప్రతి ఇంటి యొక్క కుళాయి కి సంబంధించిన వివరములు కచ్చితంగా తెలిసి ఉండాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోకపోతే ఆ సిబ్బందిపై చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అనిల్ కుమార్, శేషగిరిరావు, అసిస్టెంట్ ఇంజనీర్లు, రెవిన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ ఆమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# కోనలో వైభవంగా నృసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ



**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు25ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి గురువారం స్వర్ణ గరుడోత్సవ వాహన సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికిశాంతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై వుంచి స్వామివారికి క్షేత్రోత్సవం నిర్వహించారు. మంగళవాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మద్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్సవంలోపెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల్సిన భోజన,వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులున్నారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# ఓ అండ్ ఎం నిధులు మంజూరు చేసి కాలువల మరమత్తులు చేయాలి ..అసెంబ్లీలో ఎమ్మెల్యే



**కావలి, సెప్టంబరు 25, ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో ఇరిగేషన్ కాలువలు సక్రమంగా లేక నియోజకవర్గంలోని రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఓ అండ్ ఎం నిధులు మంజూరు చేసి కాలువల మరమత్తులు చేపట్టాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో కోరారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలను గుర్తించాల్సిన సమయం అసన్నమైందని ప్రభుత్వ దృష్టికి తీసుకోని వెల్లారు. రైతులు ఎండలో ఎండుతూ, వర్షంలో తడుస్తూ, చలిలో వణుకుతూ పంట పండిస్తున్నారని తెలిపారు. రాక్షస పాలన ముగిసిన తరువాత రాష్టంలో విస్తారంగా వర్షాలు కురిసి, డ్యాములు నిండిపోయినా, కావలి నియోజకవర్గంలో రైతులు నీటి కోరతతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో 93 చెరువులు వున్నప్పటికి వాటి మరమత్తులకు అవసరమైన ఓ అండ్ ఎం నిధులు ఇప్పటి వరకు కేటాయించలేదన్నారు. 67.93 కిలోమీటర్ల పోడవైన కావలి కాలువకు కూడా గత కోన్ని ఏళ్ళుగా సంరక్షణ నిధులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులకు చిన్న బ్రీచ్‌లు వచ్చినా మరమత్తులు చేయకపోవడంతో నీరు సముద్రంలో కలసి పోతుందని, రైతులు పంటలు వేసుకోవడానికి త్రీవ ఇబ్బంది పడుతున్నారని పేర్కోన్నారు. రాబోయే రబీ సీజన్‌లో పంటల సాగు ప్రమాదంలో పడకముందే కావలి నియోజకవర్గంలోని రైతాంగాన్ని ఆదుకోవడానికి తక్షణం ఓ అండ్ ఎం నిధులు మంజూరు చేయాలని ఆయన స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## యూరియా వాడకంపై అవగాహన సదస్సు ఏవో విజయలక్ష్మీ



**కొడవలూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని యల్లయపాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని ఎస్. విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులు యూరియా అధికంగా వాడడం వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. యూరియాకి పత్యాత్మకంగా, జనములు, జీలుగలు, పిల్లి పెసర, నవధాన్యాలు సాగు చేసుకుని నేల సారత్వం చేసుకొని తద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలియజేశారు రైతులు వివో ఏలు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదానీ కృష్ణపట్నం పోర్ట్ ద్వారా ప్రప్రథమంగా రాక్ ఫాస్ఫేట్ రవాణా



**ముత్తుకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** అదానీ పోర్ట్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ (ఎపిఎస్ఈజడ్) యొక్క అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకెపిఎల్) సెప్టెంబర్ 2025లో రెండు ముఖ్యమైన కార్యాచరణ మైలురాళ్లను నెలకొల్పింది. తద్వారా ఈ పోర్ట్ అత్యంత సమర్థవంతమైన, వినియోగదారుల కేంద్రీకృత ఓడరేవులలో ఒకటిగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ కోసం 1,84,649 మెట్రిక్ టన్నుల దిగుమతి చేసుకున్న ఇనుప ఖనిజాన్ని మోసుకెళ్తున్న ఎం వి యూరిబియా నౌక బెర్త్ నెం. 5 వద్ద 22 సెప్టెంబర్ 2025 న 24 గంటల్లో 61,500 మెట్రిక్ టన్నుల అత్యధిక డిశ్చార్జ్ రేటును సాధించింది. ఇది కార్యాచరణ సామర్థ్యం, టర్నరౌండ్లో కొత్త రికార్డును నెలకొల్పింది. ఈ విజయం వివిధ విభాగాల సమన్వయం, అంకితభావం మరియు జట్టు కృషి వలన సాధించామని, అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ సీఈవో జగదీష్ పటేల్ గురువారం తెలిపారు.

**– రాక్ ఫాస్ఫేట్ కార్గో యొక్క తొలి ప్రయాణం** తన సరుకు రవాణాను మరింత బలోపేతం చేస్తూ, ఎకెపిఎల్ సెప్టెంబర్ 2025లో తొలిసారిగా రాక్ ఫాస్ఫేట్‌ను విజయవంతంగా రవాణా చేసింది. కొత్త కస్టమర్ అయిన బ్లూ ఫాస్ఫేట్ లిమిటెడ్, కడప జిల్లాలోని తన ప్లాంట్ కోసం ఎంవి గ్లామర్ నౌకలో 13,100 మెట్రిక్ టన్నుల తీసుకువచ్చింది. కృష్ణపట్నం పోర్ట్ సామర్థ్యం సేవలు వలన బ్లూ ఫాస్ఫేట్ లిమిటెడ్, భవిష్యత్తో రాక్ ఫాస్ఫేట్ సరుకులన్నింటినీ తమ పోర్టు ద్వారా రవాణా చేయ నుందని, జగదీష్ పటేల్ తెలిపారు. మార్కెట్ మ్యాపింగ్ ద్వారా అవకాశాలను గుర్తించడంలో మరియు ముడి పదార్థాల అవసరాలకు ఓడరేవును ఇష్టపడే పోర్టు గా ఉంచడంలో ఎకెపిఎల్ మార్కెటింగ్ బృందం సాధించిన విజయంగా సీఈవో అభివర్ణించారు. అత్యధిక డిశ్చార్జ్ రేటు కొత్త సరుకు రవాణా అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ద్వారా జరగడం శుభపరిణామని సీఈవో జగదీష్ పటేల్ పేర్కొన్నారు.

## కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు అలాగే సమగ్ర శిక్షలో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన స్ట్రక్టర్స్‌కు మినిమం టైం స్కేల్ అమలు చేయాలి

– శాసన మండలిలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** గత 18 సంవత్సరాలుగా కేజీబీవీ విద్యాలయాల్లో అధిక పని భారంతో ఫుల్ టైమ్ మహిళా ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని కోరారు. లేనిపక్షంలో వారికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలన్నారు. గతంలో కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేసేందుకు.. జీవో నెంబర్లు 24, 40,5 ఇలా మూడు జీవోలు జారి చేసినప్పటికీ వారికి ఇంతవరకు ఎంటిఎస్ అమలు జరగలేదన్నారు. కనుక ప్రభుత్వం కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు తప్పనిసరిగా ఎంటిఎస్ అమలు చేయాలని శాసనమండలి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సమగ్ర శిక్ష ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పార్ట్ టైం ఇన స్ట్రక్టర్స్‌గా పనిచేస్తున్న వారు ఫుల్ టైం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరికి పార్ట్ టైం ఇన స్ట్రక్టర్స్ నుంచి ఒకేషనల్ టీచర్ హోదా కల్పించి, ఎంటిఎస్ అమలు చేయాలని శాసనమండలి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## పండిట్ దీన దయాళ్ సిద్ధాంతాలు ఆచరణీయం

– బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** వ్యక్తి గత ప్రయోజనాల కంటే, సిమిష్టి ప్రయోజనాలకు ప్రాముఖ్యతనిచ్చే వారే రాజకీయాలలో మనగలుగురని, ఇలాంటి అంశాలను సమాజానికి అందించిన బీజేపీ సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయయ అని కొనియాడారని బీజేపీ నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. ఆ పార్టీ నేతలతో కలిసి ఆయన నెల్లూరులోని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద పండిట్ దీన్ దయాల్ స్తూపం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ దీన దయాళ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై నేడు తామంతా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజకీయాలలో కొనసాగుతున్నామని రమేష్ తెలిపారు. ఆధ్యాత్మిక, నైతిక విలువలు, త్యాగంతో కూడిన ఏకాత్మత, మానవతావాదం మొదలగు సిద్ధాంతాలను ఆయన రూపొందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు కందికట్ల రాజేశ్వరి, అల్లూరు నాగేంద్ర సింగ్, మురుగ నరేష్, ఏవీ సుబ్బయ్య, గంగుల జనార్ధన్, పేట రమణయ్య, గందవళ్ల దశరధరామయ్య, కందుకూరు శివకుమార్, వెంకట కృష్ణయ్య, రఘురామయ్య, శ్రీనివాసులు, ముజీబ్, విజయశ్రీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానాన్ని ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలి




**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** రక్తదానం చేయడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని దీనిని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని నెల్లూరు జనసేన నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా రిలీజ్ సందర్భంగా కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో జనసేన నాయకులు ప్రేమ్‌కుమార్, కళ్యాణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడమనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని, దీనిపై యువత ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ శిబిరం జనసేన పార్టీ సామాజిక సేవా భావనకు ఒక ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు గునుపాటి ప్రసాద్‌రెడ్డి, గ్రామ నాయకులు గునుపాటి దయాకర్‌రెడ్డితో పాటు జనసేన సీనియర్ నాయకులు సింగంశెట్టి శ్రీరామ్, శ్రీపతి రాము, హరిరెడ్డి, రవికుమార్, పవన్ యాదవ్, రాజశేఖర్, జమీర్, తదితరులు ఉన్నారు.

## వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 27వ తేది శనివారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వైద్య శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల వైద్యసేవలు, స్కానింగ్‌లు, స్క్రీనింగఖ టెస్టులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని వారు ఉపయోగించుకోవాలన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, సెప్టెంబరు25 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమా న్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హిమవతి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వస్త్ నారి శష క్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్



**బిట్రగుంట సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** బోగోలు మండలం పరిధిలోని కొండ బిట్రగుంట గ్రామం నందు గురువారం వైద్య ఆరోగ్య శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా . వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని కోవూరుపల్లి ప్రాథమిక వైద్యధికారి రామకృష్ణ తెలిపారు. ఈ శిబిరం లో 104 మంది వైద్య సేవలు వినియోగిం చు కోవడం జరిగింది.ఐసిడిఎస్ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్స్ ఏర్పాటు చేసి , గర్భవతులకు పౌష్టికా హారం అందజేయడం, కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్, గుం డె సంబంధిత వ్యాధులకి సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రావి.విజయకుమార్ , వాకా.మహేష్ రెడ్డి వాకా.శంకర్ రెడ్డి ,రావి. రంగయ్య శీ. గోపాల్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిత్య ప్రశాంతి, హెల్త్ సూపెర్వైసోర్ వసంత, ఐసిడిఎస్ సూపెర్వైసోర్ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి రాజ గోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ నెల 26 వ తేది స్వస్త్ నారి శష క్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోవూరు పల్లి, ఎస్ వి పాలెం గ్రామాలలో ప్రముఖ కాన్పులు మరియు ప్రసూతి వైద్యులు( ప్రైవేట్ హాస్పిటల్ కావలి) డాక్టర్ మల్లి.పద్మ హాజరు అవ్వడం జరుగుతుంది. గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యధికారి రామకృష్ణ కోరడమైనది.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి



**వింజమూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాటివల్ల తగిన జాగ్రత్తలు వహించాలని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కార్తీక్ తెలిపారు. ప్రస్తుతం వైరల్ జ్వరాలు జలుబు దగ్గు ఎక్కువగా వ్యాపిస్తున్నాయని సరైన సమయంలో తగిన చికిత్స చేయించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆకోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని తెలిపారు. కాచిచల్లార్చిన నీటిని తాగాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే విధంగా తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆహార నియమాలను సరైన విధంగా ఎంచుకోవాలన్నారు. వైరల్ జ్వరాలు వచ్చినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి వైద్య సలహా మేరకు చికిత్స తీసుకోవాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు అనుగుణంగా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు.

## ఓ అండ్ ఎం నిధులు మంజూరు చేసి కాలువల మరమత్తులు చేయాలి

..అసెంబ్లీలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి



**కావలి,సెప్టంబరు25ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలో ఇరిగేషన్ కాలువలు సక్రమంగా లేక నియోజకవర్గంలోని రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఓ అండ్ ఎం నిధులు మంజూరు చేసి కాలువల మరమత్తులు చేపట్టాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి అసెంబ్లీలో కోరారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలను గుర్తించాల్సిన సమయం అసన్నమైందని ప్రభుత్వ దృష్టికి తీసుకోని వెల్లారు. రైతులు ఎండలో ఎండుతూ, వర్షంలో తడుస్తూ, చలిలో వణుకుతూ పంట పండిస్తున్నారని తెలిపారు. రాక్షస పాలన ముగిసిన తరువాత రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, డ్యాములు నిండిపోయినా, కావలి నియోజకవర్గంలో రైతులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో 93 చెరువులు వున్నప్పటికి వాటి మరమత్తులకు అవసరమైన ఓ అండ్ ఎం నిధులు ఇప్పటి వరకు కేటాయించలేదన్నారు. 67.93 కిలోమీటర్ల పొడవైన కావలి కాలువకు కూడా గత కొన్ని ఏళ్ళుగా సంరక్షణ నిధులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులకు చిన్న బ్రీచ్‌లు వచ్చినా మరమత్తులు చేయకపోవడంతో నీరు సముద్రంలో కలసి పోతుందని, రైతులు పంటలు వేసుకోవడానికి త్రీవ ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రబీ సీజన్‌లో పంటల సాగు ప్రమాదంలో పడకముందే కావలి నియోజకవర్గంలోని రైతాంగాన్ని ఆదుకోవడానికి తక్షణం ఓ అండ్ ఎం నిధులు మంజూరు చేయాలని ఆయన స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ కార్యక్రమం



**వింజమూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్థ్ నారీ– సశక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యశాల డీడీఓ కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్టు శ్వేత మాట్లాడుతూ స్వస్థనారీ– సశక్త్ పరివార్ కార్యక్ర మం ముఖ్య ఉద్దేశం మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. బిడ్డ పుట్టినప్పుడు నుండి తమ ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఇతర ప్రత్యేక సేవలను అందించేందుకు అవసరమైన చర్యల గురించి తెలియజేయడమే ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. అదే విధంగా 12 సంవత్సరాల తర్వాత యుక్త వయసులో బాలికలకు నెలసరి సమస్యలు గర్భధారణ ప్రసవం తదితర సమస్యలు ఉంటాయని వాటన్నిటి నుంచి రక్షణ కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశింపబడిందని తెలిపారు. బాలికలు ఆరోగ్యవంతంగా ఉంటే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని అందుకోసమే ఈ కార్యక్రమాన్ని రూపొందించని ఈ కార్యక్రమం ద్వారా అందించే అన్ని సేవలను సద్వినియోగపరుచుకోవాలని తద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ఎస్ఎన్ఎస్‌పీ కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడిందని ఆయన తెలియజేశారు. పట్టణంలోనే ప్రతి సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆ ప్రాంత వాసులకు అన్ని విధాల వైద్య సేవలు అందించేందుకు రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాలకు చెందిన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలు కౌమర దశలో ఉన్న బాలికలు వారి సమస్యలను గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత ఆరోగ్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముష్వీర్, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ హుస్నా, డాక్టర్ అన్వేష్, డాక్టర్ వైద్యశాల సిబ్బంది సర్పంచ్ ఎన్.సుజనా, నాయకులు దేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, బీజేపీ మండల కన్వీనర్ దేగా మధు యాదవ్, మెంటా రమేష్, వైద్యశాల కమిటీ సభ్యులు ఎమ్మెస్ నాయుడు తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు కావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారని, ఈ మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతివ్వడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడైతే వరిపంట ఉంటుందో ఆ రైతులు వారి వారి సమీపంలోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం అమ్ముకోవడానికి వీలు ఉంటుందన్నారు. అటువంటి వారికే షెడ్యూల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. జిల్లాలో ఐపీఎల్ యూరియా 2670 టన్నులు రావడం జరుగుతుందని, ఆ యూరియాను రైతులకు అందుబాటులో ఉండేందుకు డీలర్ల దగ్గర, రైతు సేవా కేంద్రాల దగ్గర ఉంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం గోదాముల్లో 1500 టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. రానున్న సీజన్‌కు సంబంధించి రైతులకు యూరియా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంచేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందిచిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 67 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, నర్సోజీరావు, మండల వ్యవసాయాధికారిణి రజని, తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాత వార్త :** గర్భవతులు, బాలిం తలు పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సక్రమంగా తీసుకోవాలని డాక్టర్ నిరంజన్ అన్నారు. కోవూరులోని సచివాలయం–2,3 పరిధిలో గురువారం స్వస్థ్ నారీ– సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్ర మం భాగంగా మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఇటువంటి మంచి అవకాశాన్ని మహిళలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తప్పకుండా గర్భవతులు, బాలింతలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహార లోపం వస్తే కాన్పు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాలు, పండ్లు, ఆకుకూరలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె. ఉమా, గ్రామ సర్పంచ్ వై. విజయ, పంచాయతీ కార్యదర్శి ఆదెమ్మ, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, ప్రవీణ, నరసమ్మ, సౌదామని, సుమతి, ముత్యాలమ్మ, నాగమ్మ, రుక్మిణి, ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీరామునికి భోగబాగ్యాలపై ఏమాత్రం ఆసక్తి లేదు



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** శ్రీరామ చంద్రునికి భోగ భాగ్యాలపై ఎంతమాత్రం ఆసక్తి లేదని, ఆయన మహ మహితాత్ముడని సత్యానంద ఆశ్రమ పండితులు అవధాని కోట రాజశేఖర్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో దసరా ఉత్సవాల సందర్భంగా భగవాన్ సత్యానంద మహర్షుల వారి 29వ ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని గురువారం అవధాని కోట రాజశేఖర్ ఆధ్వర్యంలో శ్రీమద్ రామాయణ ప్రవచనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఆఆయన మాట్లాడుతూ శ్రీరామునికి పట్టాభిషేకం చేయడమే తగినదని, వనవాసం తగదని లక్ష్మణుడు బాధ పడ్డారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రుడు పట్టాభిషేకం కంటే వనవాసమే తనకు ఎక్కువ ఆనందాన్ని కలిగించగలదన్నారు. అడవిలో మునుల ఆశ్రమాలకు వెళ్లి అక్కడ ఉంటే మహర్షులను దర్శించి వారి ఆశీస్సులు పొందే భాగ్యం వనవాసంలోనే కలుగుతుందన్నారు. శ్రీరామచంద్రుడు వనవాసానికి వెళ్లే ముందు తనకు సంబంధించిన ధనము, ఆభరణాలను పూర్తిగా పేదలకు దానం చేసిన లోకైక నాధుడు ఆయనే అన్నారు. తనతో పాటు అడవులకు వస్తానని మాతృమూర్తి కౌశల్య అంటే పతి సేవ కంటే ఉత్తమమైనది మరొకటి లేదని తల్లికి కూడా పతి సేవ ధర్మాన్ని ఉపదేశించిన ధర్మవేత్త శ్రీరామచంద్రుడు అన్నారు. అటువంటి మహనీయుని ప్రవచనాలు విన్నా, ప్రజలకు మంచి కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో విద్వాన్ చీమకుర్తి వెంకటేశ్వరరావు, శ్రీ రామతీర్థ స్వామి, శ్రీ పురుషోత్తమ తీర్థస్వామి, కార్యదర్శి నాగేశ్వరరావులు పలు విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల సమాఖ్య ఈసీ సమావేశం



**వింజమూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** మండల సమాఖ్య ఈసీ సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు మహేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఏపీఎం సుధాకరరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనిధి బ్యాంకు ఉన్నతి సీఏఫ్ రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడం అంశాలపై తెలియజేశారు. అలాగే మన డబ్బులు మన లెక్కలు ప్రతి సభ్యురాలుకు సంబంధించిన లావాదేవీలు వారి మొబైల్ ద్వారా తెలుసుకొనేందుకు ఏ విధంగా నమోదు చేసుకోవాలో తెలియజేశారు. అలాగే మండల సమాఖ్యలోని సంఘబంధ సభ్యులు అర్హత కలిగినటువంటి వారు పశువులు గేదెలు, కోళ్ల సంబంధించిన యూనిట్లు నెలకొల్పుకునేందుకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా వీఓ సమావేశాలు సక్రమంగా క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే ఆ సంఘానికి మంచి పేరు రావడంతో పాటు అధిక రుణాలు ఇచ్చేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు సునీత, సుశీల, లక్ష్మీకుమారి, విజయమ్మ, ఎఫ్బీఓపీ ఆదిలక్ష్మీ, అకౌంటెంట్ సువార్తమ్మ, సంఘబంధ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సచివాలయంలో స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్



**వింజమూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** వింజమూరులోని సచివాలయం 5 పరిధిలో గురువారం వైద్య, ఆరోగ్య సిబ్బందితో కలిసి మహిళల సంపూర్ణ ఆరోగ్యం కొరకు స్వస్థ్ నారీ– సశక్త్ పరివార్ అభియాన్(ఆరోగ్యవంతమైన మహిళ– శక్తివంతమైన కుటుంబం) ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ముందు గా వైద్య ఆరోగ్య ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆరోగ్యం కొరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని వాటిని సద్వినియోగపరుచుకొన్నారు. అనంతరం వైద్యాధికారి మురళీధర్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న వైద్య శిబిరాలు వలన మహిళల్లో వివిధ రకాలైన వ్యాధుల గురించి అవగాహన కల్పించి, వైద్య చికిత్సలు చేయటం జరుగుతుందని, వ్యాధుల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. శిబిరంలో ముఖ్యంగా యుక్త వయసుకు వచ్చిన బాలికలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలను గురించి తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సక్కుబాయి, హెచ్ఈ వెంకట సుబ్బయ్య, సూపర్‌వైజర్ వెంకటరెడ్డి, లీలమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ సునీత, జానకి ఉషా, విజయలక్ష్మీ, ఏఎన్ఎంలు షాకీరా, సునీత, మానస, విజయశ్రీ, విజయమ్మ, చిన్నయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, ఎఫ్‌డీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో మాగుంట పార్వతమ్మకు ఘన నివాళులు



**కావలి, సెప్టంబరు25ప్రభాతవార్త :** ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ యంపీ మాగుంట పార్వతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా కావలిలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులు, ఆధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ మాగుంట పార్వతమ్మ రాజకీయ నాయకురాలే కాకుండా సేవా దృక్పథం కలిగిన వ్యక్తి అన్నారు. విద్య, ఆరోగ్య రంగాలలో ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రజల పట్ల అంకిత భావంతో పనిచేసిన ఆమె అందరికి ఆదర్శమన్నారు. పార్వతమ్మ చూపిన మార్గంలో యువత నడవాలని, సమాజానికి సేవ చేయడమే నిజమైన రాజకీయమని ఆమె నిరూపించాని తెలిపారు. ఈ తరహా వ్యక్తిత్వాలను గుర్తు చేసుకుంటూ మనం కూడా సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపకులు, విద్యార్థులు వున్నారు.

## ఫార్మాసిస్ట్‌ల సేవలు నిరుపమానం




**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** ఆస్పత్రుల్లో ఫార్మాసిస్టులు చేస్తున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోవూరు, ఇనమడుగు ఆస్పత్రుల్లో ఫార్మాసిస్టులుగా పనిచేస్తున్న నరసింహులు, పార్థసారధి, పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువా, మెమెంటో , గిఫ్ట్‌లతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫార్మాసిస్ట్‌లు ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్విరామంగా సేవలు అందిస్తారని, ఆరోగ్య సంరక్షణలో ఫార్మాసిస్ట్‌ల పాత్ర ముఖ్యమైందన్నారు. రోగులకు సురక్షితమైన ప్రభావ వంతమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో ఫార్మాసిస్ట్‌ల అంకితభావం, కృషి ఎనలేనిదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వంశీ, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ మైనుద్దీన్, డాక్టర్ కౌశిక, డాక్టర్ గంగాధర్‌లు పలు సూచనలు చేశారు. అనంతరం ఫార్మాసిస్ట్ డే సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఫార్మాసిస్ట్ నరసింహులు, ఇనమడుగు పీహెచ్‌సీ ఫార్మాసిస్ట్ పార్థసారధి, హెడ్ నర్సు ప్రసూనలత, నర్సులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

**– వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 27వ తేది శనివారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వైద్య శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల వైద్యసేవలు, స్కానింగ్‌లు, స్క్రీనింగఖ టెస్టులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని వారు ఉపయోగించుకోవాలన్నారు.

## భారతదేశం సువిశాలమైనది



**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** ఈ దేశాన్ని ఎవరూ ఏమి చేయలేరని, మహర్షులు, తపోధనులు పుట్టిన ఈ భారతావనిని ఎవరూ ఏమి చేయలేరని ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థ స్వామీజీ తెలిపారు. ఆశ్రమంలో గురువారం సత్యానంద మహర్షుల వారి 29వ ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని ఆ మహనీయుని విగ్రహానికి అభిషేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశంలోనే భారతదేశానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు యుద్ధాలు, ఇతర విషయాలతో కల్లోలంగా ఉన్నా భారతదేశంలో మాత్రం ప్రశాంతంగా ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు వేదాలు, ఉపనిషిత్తులు చదవడమే కాకుండా తల్లిదండ్రులను గురువులను పూజించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సత్యానంద మహర్షి ఉపదేశించిన పలు ఉపదేశాలు నేటికీ ఆచరణలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సత్యానంద స్వామి, పరమేశ్వర మాతాజీ, రామకృష్ణయ్య, ఆత్మానంద స్వామి, గంగుల శ్రీధర్, పురుషోత్తమ తీర్థ స్వామీజీ, రామకృష్ణ తీర్థ స్వామి, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావులు పలు విషయాలను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రధాని జన్మదిన సందర్బంగా ఉచిత దంత వైద్యశిబిరం



**మనుబోలు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్బంగా మనుబోలు మండల బదెవోలు గ్రామంలో గురువారం మండల అధ్యక్షులు రామిరెడ్డి మైనార్టీ నాయకుడు అల్లాబక్ష ఆధ్వర్యంలో గూడూరుకి చెందిన డాక్టర్ మస్తాన్ చే ఉచిత దంత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోగులకు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ ఇంచార్జి రవీంద్రరెడ్డి మండలాధ్యక్షులు వాసిరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతు 15 రోజులుపాటు సేవా కార్యక్రమాలు చేయాలని బిజెపి అధిష్టానం నిర్ణయించిందని ఇందులో భాగంగా దంత వైద్యశిబిరం ఏర్పాటు చేసి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. బిజెపి ప్రతి నాయకుడు కార్యకర్త ఆశయాలు కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా దీన్‌దయాళ్ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బోలా శ్రీనివాసులు,కిసాన్ మోర్చ వేణుగోపాల్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, గోపిరెడ్డి, పార్టీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులకు జిఎస్‌టిపై తూనికల శాఖ అవగాహన



**బుచ్చి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని వ్యాపారస్తులకు తూనికలశాఖ ఇనస్పెక్టర్ షేక్. రియాజ్ అహ్మద్ జిఎస్‌టిపైన అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిని నిత్యావసరుకులకు ఉన్న 12 శాతం నుడి 5 శాతం చేసిందని ఆయన తెలిపారు. వ్యాపారస్తులు జిఎస్‌టిలో తగ్గిన వస్తువుల పట్టిక బోర్డు దుకాణాల వద్ద ఉంచాలని సూచించారు. వ్యాపారస్తులు సరుకులు అమ్మే సమయంలో తగ్గిన జిఎస్‌టి ప్రకారమే అమ్మకాలు సాగించాలని అన్నారు. ఈవిషయమైన దుకాణ దారులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## మొక్కు బడిగా " స్వస్తినారి సశక్తి పరివార్ "



**చేజర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ పరిరక్షణ కోసం ఎంతో ఉత్తమ ఉద్దేశంతో ఏర్పాటు చేసిన " స్వస్తినారి సశక్తి పరివార్ " అభియాన్ పథకం అమలు తీరు చేజర్ల మండలంలో మొక్కుబడిగా సాగుతోంది, గ్రామీణ ప్రాంతంలో ప్రధమంగా ఈ పథకాన్ని ఉద్దేశం సమాచరం చేరవేయడంలో వైద్య ఆరోగ్య సిబ్బంది నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహారిస్తున్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ప్రత్యేకించి ఆరోగ్య భద్రత కల్పించడంలో భాగంగా నిర్ణయించిన ఈ పథకం వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఉదాసీనత ఫలితంగా లక్ష్యం నీరు గారుతోంది. ప్రత్యేకించి చేజర్ల మండలంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఈపథకం అమలు తీరు లోపభూయిష్టంగా ఉంది, ఉదాహారణకు గురువారం చేజర్ల మండలం యనమదల గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆ గ్రామస్తులకు అంతంత మాత్రం సమాచారం అందించి వచ్చామా.... వెళ్ళామా ,,,, అన్న చందంగా మొక్కుబడిగా కార్యక్రమం నిర్వహించారని గ్రామస్తులు తీవ్రంగా విమర్శలు చేశారు. ఇదే తరహాలో పలు గ్రామాలలో లేక పోలేదు. ఐసిడిఎస్ సిబ్బంది కూడా మహిళలకు పోషణ పై అవగాహన కల్పించాల్సి వుంది. ఆదిశగా జరగట్లేదని ఆరోపణలున్నాయి. తూ...తూ .. మంత్రంగా నిర్వహిస్తున్నారు. జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టి పథకాన్ని లక్ష్మానికి చేరువ అయ్యే విధంగా అమలు చేయాల్సి వుంది. ఈవిషయంపై చేజర్ల వైద్యాధికారి అన్సుదార్‌ను వివరణ కోరేందుకు పోన్ చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## గ్రామకంఠం భూమిని విడిపించండి



సీతారామపురం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలోని సింగారెడ్డిపల్లి బిసి కాలనీలోని సర్వే నెంబర్ 96 గ్రామ కంఠం భూమినిగెంట్లైన శేఖర్ అనే వ్యక్తి ఆక్రమించి అదే గ్రామంలోని కొందరికి గతంలో అమ్మకాలు జరిపినట్లు సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మతకాల నాగయ్య అనే వ్యక్తి అరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సింగారెడ్డిపల్లి గ్రామంలోని బిసి కాలనీ వద్ద ఉన్న తమ ఇంటి ముందు ఉన్న గ్రామకంఠానికి చెందిన ఖాళీ స్థలంలో ట్రాక్టర్లు మిల్లర్లను తమ ఇంటి ముఖ ద్వారానికి అడ్డంగా పెట్టి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పరుస్తు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదేమిటి అని స్థలం ఆక్రమించిన వ్యక్తిని నిలదీయంగా ఈ స్థలంను గతంలోనే కొనుగోలు చేశానని ఇది మా సొంత భూమిని అంటు ఈ స్థలం వైపుగా నడిచేందుకు వీలు లేదంటు నిత్యం తీవ్ర పదజాంతో దూషిస్తు బెదిరింపులకు పాలుపడడంతో బాధితుడు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా విఆర్ఓ పంచాయితీ కార్యదర్శి ఘటనా స్థలాన్ని పరిశీలించి ఖాళీ స్థలంలో నిలుపుదల చేసిన వాహనాలను తీయ్యాలని ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేయకుండా భూ ఆక్రమణ దారుడు బాధితునిపై గొడవలకు దిగుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పందించి ప్రభుత్వం గ్రామ కంఠం భూమిని విడిపించి తమ ఇంటి రాకపోకలకు మార్గం కల్పించేలా చొరవ చూపాలని ఆయన కోరారు.

## బలరామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే - మేకపాటి



**ఆత్మకూరు ,సెప్టెంబరు25,ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని వెన్నవాడ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు పర్వతరెడ్డి బలరామిరెడ్డి ఇటీవల మృతిచెందారు. ఈసందర్భంగా ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం స్వయంగా వెన్నవాడకు వెళ్ళి బలరామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బలరామిరెడ్డి మృతికి గల కారణాలను బలరామిరెడ్డి కుమారుడు మధుసూధన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వారిని ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని యర్రబల్లి గ్రామంలో ఇటీవల విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన వైఎస్ఆర్‌సిపి నాయకులు ఉలవ వీరరాఘవులును గురువారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. చేతికందివచ్చిన కుమారుడు వినీల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు. వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే 'మేకపాటి'



**అనంతసాగరం ,సెప్టెంబరు25,ప్రభాతవార్త :** అనంతసాగరం మండలంలోని వరికుంటపాడు గ్రామంలోని వైఎస్ఆర్‌సిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు తిరుమలరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తల్లి రమణమ్మ ఇటీవల మృతి చెందారు. దాంతో గురువారం ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి రమణమ్మ ఉత్తర క్రియల కార్యక్రమానికి హాజరయ్యారు. రమణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుమలరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ని వారి కుటుంబ సభ్యులను విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంటన మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, నాయకులు మెట్టుకూరు సుబ్బారెడ్డి, గుండుబోయిన కృష్ణయ్య, మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో స్వస్థనారీ- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**ఉదయగిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం స్వస్థ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గండిపాలెం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ శివ కల్పన మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్య సంరక్షణ అందించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు కిషోర్ బాలికలకు వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సీడీపీవో పుణ్యవతి, సూపర్‌వైజర్ షాను, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ కాత్యాయని దేవి అలంకారం



**కావలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** కావలి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కుంకుమార్చన, మహా మంగళహారతి, సంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగింది అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని రకరకాల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.

## శేషపానుపు అలంకారంలో శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు



**బుచ్చి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం కాశీపాళెంలోని శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో జరుగున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు శేషపానుపు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని అత్యంత సుందరంగా పరిమళపుష్పాలాతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా పెంద్యాల నాగ సుభాష్ చంద్ర-రమాదేవి, కుమారుడు లక్ష్మీక్రాంత్, పూలంగిసేవ అమ్మవారికి సహస్ర దీపాలంకరణ సేవ తదుపరి ప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమాలను ఆలయ అద్యక్షులు బండారు వేణుగోపాల్ శ్రేష్ఠి, దేవస్థానం పాలక వర్గ సభ్యులు గౌరవ అద్యక్షులు సరాబు సీతయ్య, మొగళ్లూరి వెంకటశేషయ్య, తిరివీధి రాధాకృష్ణయ్య, అద్యక్షులు బండారు వేణుగోపాల్, ఉపాధ్యాక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, చిన్ని వెంకట రమణయ్య ( సివిఆర్ ) కార్యదర్శి సరాబు వెంకటనాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు కూరపాటి శశికుమార్, బల్లాని వెంకటరామయ్య, కోశాధికారి అమర్తలూరు రాజా రమేష్, ఉపకోశాధికారి సరాబు నాగేంద్ర ప్రసాద్ ,కమీటి సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## బాలాజీ నగర్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** ప్రవేక్ కల్ప్ కంపెనీ ఆధ్వర్యంలో, శ్రీకృష్ణ ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ సహకారంతో స్థానిక బాలాజీ నగర్‌లోని అద్దాల సాయిబాబా మందిరం వద్ద గురువారం ఎముకలు కీళ్ల వ్యాధులకు సంబంధించి ప్రత్యేక ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోగులకు ఉచితంగా ఎముకల పటుత్వ పరీక్ష నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ టి.పి. నాయుడు రోగులను పరీక్షించి, వైద్య చికిత్సలను అందించారు. ఈ శిబిరంలో సుమారు 75 మందికి ఉచిత రక్త, బిఎండి పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందించినట్లు డాక్టర్ టిపి నాయుడు తెలిపారు. ఈ శిబిరంలో సాయిబాబా మందిరం చైర్మెన్ మధుసాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శాసన మండలి వద్ద మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉద్యోగులకు పిఆర్‌సి గడువు పూర్తై రెండేళ్లు అవుతున్నా ఇప్పటివరకు ఐఆర్ ప్రకటించకపోవడం ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్లేనని ఆయన అన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేనంతగా ఉద్యోగుల బకాయిలు పేరుకుపోయాయని, ప్రస్తుతం అవి 30 వేల కోట్లకు చేరిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు మిగలలేదని గుర్తు చేశారు. ఉద్యోగులకు సంబంధించిన నాలుగు డీఎలు పెండింగ్‌లో ఉండగా, ఐఆర్ ప్రకటించకపోవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఇళ్లు కట్టుకోవడం, పిల్లల పెళ్లిళ్లు, శుభకార్యాలు నిర్వహించుకోవడం కోసం ఉద్యోగులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వేతనాలు సమయానికి చెల్లించారని, విడతలవారీగా బకాయిలు క్లియర్ చేసినట్లు గుర్తు చేశారు. అయితే, కూటమి నేతలు అధికారంలోకి వచ్చేముందు ఉద్యోగుల బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు పరిస్థితిని మరింత దారుణంగా మార్చారని విమర్శించారు. కూటమి నేతలు ఉద్యోగులను ఎగతాళి చేస్తూ "రివర్స్ పిఆర్సి అని మాట్లాడటం దారుణమని మండిపడ్డారు. ఒక పిఆర్సి వేసి దానిని తగ్గిస్తేనే అది రివర్స్ పిఆర్సి అవుతుందని, కానీ 23శాతం పిఆర్సి అమలు చేయడం రివర్స్ కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ మంత్రి కూడా ఉద్యోగులను, ఉపాధ్యాయులను అవమానించే రీతిలో అసెంబ్లీలో మాట్లాడటం తగదని హెచ్చరించారు. ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ప్రభుత్వం ఐఆర్‌ప్రకటించి, పిఆర్‌సి కమిటీని ఏర్పాటు చేసి, నాలుగు డీఎలతో పాటు పెండింగ్ బకాయిలను విడతలవారీగా విడుదల చేయాలని వైఎస్ఆర్సీపీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి



**దగదర్తి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** మహిళలు, పిల్లల శ్రేయస్సుకు వైద్య శిబిరం దగదర్తి మండల ప్రాంతమైన దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెలుపోడు సచివాలయం నందు స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారిణి డాక్టర్ టి.అలేఖ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు శ్రేయస్సు కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలకు సంబంధించి దీర్ఘకాలిక వ్యాధులను ముందుగా గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, మరింత మెరుగైన వైద్య సేవలు పొంది ఆరోగ్యపరంగా కుటుంబాలను బలోపేతం చేయడం కోసం అలాగే మహిళలు ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాకుండా ఉండడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని డాక్టర్ అఖిల అన్నారు. కంటి పరీక్షలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.కొండారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, చంద్రశేఖర్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, ఆర్.విజయమ్మ హెల్త్ సూపర్‌వైజర్, జే.వాణి ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఎంఎల్‌హెచ్‌పీలు ఎం.విజయలక్ష్మీ, పి.గోపిరాజు, కే.శావలిని, హెల్త్ అసిస్టెంట్‌రవీంద్ర, విజయ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**చేజర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** రక్తదానం చేయడం అనేది ప్రాణదానంతో సమానమని జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీదర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేజర్ల యుటిఎఫ్ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినం పురస్కరించుకోని పక్షోత్సవాలు గురువారం బిజెపి మండల అధ్యక్షులు గుండాల విజయ్‌బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నెల్లూరు రెడ్ క్రాస్ వారి సంస్థ ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈరక్తదాన శిబిరంలో 75 మందితో రక్తదానం చేయడం జరిగింది. వంశీదర్‌రెడ్డి మాట్లాడుతు యువత అంతా రక్తదానం చేసి మరొకరి ప్రాణదానం పెట్టాలని కోరారు. ప్రధానమంత్రి 75వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బిజెపినాయకులు కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మనదేశంలో మన ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే వస్తువులను కొనుగోలు చేసి మన దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన జిఎస్‌టి స్లాబ్ విధానం పేద ప్రజలకు ఎంతో ఉపశయనం కలిగిందన్నారు. దేశంలో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ప్రవేశపెడుతున్నారని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య చేజర్ల మండల ఇన్‌చార్జి భరత్‌రెడ్డి, జగ్గారెడ్డి, విజయ్‌రెడ్డి, శివారెడ్డి కోటిరెడ్డి, ఒర్సు పెంచలయ్య, తదితరు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిటిడి పరాకామని కుంబకోణం పైన గోడపత్రికలు అంటిస్తున్న టీడీపీ నేతలు



బిట్రగుంట సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: తిరుపతి తిరుమలలో దేవుని పరకామని డబ్బులు దొంగతనం మహా పాపం పేరుతో వాల్ పోస్టర్ మండల కేంద్రమైన బోగోలలో యూనియన్ బ్యాంకు స్టేట్ బ్యాంకు మార్కెట్ ప్రాం తాలలో కావలి శాసనసభ్యులు దగు మాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వాల్ పోస్టర్ అంటిస్తున్న బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు నాగులవరం పి ఏ సి ఎస్ అధ్యక్షులు చిలకపాటి వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి లేలపల్లి సుధీర్ బాబు మండల కోశాధికారి పుట్టా సుబ్బారావు బిజెపి జిల్లా నాయకులు నూకసాని శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గనిపినేని నాగరాజు నాయకులు పుచ్చకాయల రమేష్ నేటి పిచ్చయ్య యాదవ్ ఎజికే ల్ మనోహర్ కిరణ్ జానకి రామయ్య ఎస్కే సుభాని భాష తదితరులు పాల్గొన్నారు

## రేషన్ సరుకుల పంపిణీని సక్రమంగా చేపట్టండి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** ప్రజా పంపిణీ వ్యవస్థలో డీలర్లు ఇష్టానుసారం నడుచుకుంటూ సరుకుల పంపిణీని సక్రమంగా చేపట్టడం లేదని ఐద్వా జిల్లా నాయకురాలు మస్తాన్ బి ఆరోపించారు. ఈ మేరకు ఐద్వా నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌బి మాట్లాడుతూ ప్రజలకు జవాదుదారీ తనంగా ఉండాల్సిన డీలర్లు సరుకులను సక్రమంగా పంపిణీ చేయడం లేదన్నారు. నేతలు నెలంతా సరుకులు పంపిణీ చేయమని ఆదేశించాన, నెల్లూరు నగరంలో అందుకనుగుణంగా నడుచుకోవడం లేదన్నారు. ప్రతి నెల 6, 7వ తేదీలకే బియ్యం, పంచదార అయిపోయాయని డీలర్లు చేతులెత్తేస్తున్నారని ఆరోపించారు. వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించినా, డీలర్లు ఎక్కుడా అలా చేయడం లేదన్నారు. ప్రస్తుతం అందిస్తున్న బియ్యంతో అన్నం ముద్దగా తయారవుతుందని, నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. అనంతరం ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ మాట్లాడుతూ రేషన్ షాపుల వద్ద స్మార్ట్ కార్డులు పొందవచ్చుని అర్బన్ తహసీల్దార్ సెలవిస్తుండగా డీలర్లు మాత్రం స్మార్ట్ రేషన్ కార్డులను సచివాలయాలలో పొందాలని చెప్పడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా, నిబంధనలు మార్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15వ తేదీ వరకు గడువు ఉండగా 6,7వ తేదీలకే సరుకులు అయిపోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో మాదిరి 14 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని కోరారు. లేదంటే రేషన్ షాపుల ద్వారా అన్ని సరుకులు అందించే వరకు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షురాలు సుబ్బమ్మ, నేతలు సంపూర్ణ, ఆదిలక్ష్మీ, భార్గవి, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్షోత్సవాల్లో భాగంగా బీజేపీ రక్తదానం



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవాపక్షోత్సవాలను, నెల్లూరు నగరంలో విరివిగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నెల్లూరు మూలపేట మండల శాఖ ఆధ్వర్యంలో అలంకార్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని స్వర్ణ భారత్ ట్రస్టు చైర్మన్ దీపా వెంకట్, రాష్ట్ర స్థాయి నేతలు, కందికట్ల రాజేశ్వరి, పి.సురేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి, నేతలు మిడతల రమేష్, మండ్ల ఈశ్వరయ్య, తదితరులు విచ్చేసి రక్తదాతలను అభినందించారు. తొలుత దీన్ దయాల్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీపా వెంకట్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు ప్రజలకు అందేలా కృషి చేయలని ఆ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో సేవాపక్షోత్సవాల్లో భాగంగా సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో 750 మంది వరకు రక్తదానం చేశారని, ఇది తమకెంతో ఆనందంగా ఉందన్నారు. మూలాపేట మండల శాఖ నాయకులను అభినందించారు .ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు వీర రాఘవులు, నరేష్, సృజన, పద్మ, రమేష్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఏకైక సీఎం చంద్రబాబు




**నెల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త -వైద్యం :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కేవలం 15 నెలలోనే 16,347 మంది డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలను అందించి చరిత్ర సృష్టించిన ఘనట కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, విజనరి నాయకుడు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్లఉ అంకితభావంతో పని చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక వీఆర్ కళాశాల సెంటర్లో తెలుగుదేశం పార్టీ యువ నేత కృష్ణ యాదవ్ నేతృత్వంలో మెగా డీఎస్సీ నియామక పత్రాలు అందించిన సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం నిరుద్యోగుల్లో మహిళల్లో, అన్ని వర్గాల ప్రజల్లో హర్షాతికేరాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అలాగే నిరుద్యోగ యువతకు డీఎస్సీ ప్రకటించి నియామకాలు చేపట్టిన ఏకైక ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు గడిచిన 16 నెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నాడు నేడు పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని, గోడలకు బెంచీలకు రంగులు కొట్టి ఏదో సాధించామని చెప్పుకున్నారని పట్టాభి ఆరోపించారు ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగ యువతను జగన్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందన్నారు. నేడు విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని చెప్పుకొచ్చారు.

## ఏపీఎన్‌జీజీవో సభ్యత్వ నమోదు



**వింజమూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఏపీఎన్‌జీజీఓ వింజమూరు తాలూకా పరిధిలోని కలిగిరి, వింజమూరు, కొండాపురం మండలాల్లో ఆ సంఘ అధ్యక్షులు వెలుగోటి మధు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అన్ని శాఖల గవర్నమెంట్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు జరుగుతుంది. నవంబర్‌లో ఎన్నుకోబోవు ఏపీ ఎన్జీజీవో వింజమూరు తాలూకా కార్యవర్గం ఎన్నికలు నేపధ్యంలో ఈ సభ్యత్వ నమోదు జరుగుతుందని అధ్యక్షుఉ మధు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, వారి శ్రేయస్సు కొరకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం ముందుంచదే ఏకైక ఉద్యోగుల సమాఖ్య ఏపీఎన్‌జీజీఓ అని, అందరూ ప్రభుత్వ ఉద్యోగులు శ్రేయస్సు కొరకు ఈ సమాఖ్యలో చేరి సభ్యత్వం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్‌జీజీఓ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ బుచ్చిరెడ్డిపాళెం యజ్ఞంలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలి : చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** ఇంటికో చెట్టు నాటి కాలుష్యాన్ని తరిమి కొట్టాలని బుచ్చిరెడ్డిపాళెం ము న్సిఫల్ ప్రజలకు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ పిలుపునిచ్చారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు స్వచ్ఛోత్సవ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తు బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన భారీ ర్యాలీ ఆమె పాల్గొన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణాన్ని జీరో వేస్టు పట్టణంగా తీర్దిదిద్దడంలో కష్టపడుతున్న పారిశుధ్య సిబ్బంది మరియు పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ డి.బాలకృష్ణా, వైస్ చైర్‌పర్సన్ పఠాన్‌నస్రీన్, కౌన్సిలర్లు కత్తి నాగరాజు, బెళ్ళం మల్లారెడ్డి, రామూరి సత్యం, మున్సిఫల్ ఎఇలు వెంకటేష్, పూజిత గార్లతోపాటు మునిసిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాత్యాయనీ గా రాజరాజేశ్వరి దేవి



**బిట్రగుంట సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావు పేటలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం లో గురువారం దేవి నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా రాజరాజేశ్వరి దేవిని కాత్యాయనీ అవతారంలో అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు

మధుకైటభ వధ అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి


























బుచ్చి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్న వాడలో శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్న వ రాత్రి వేడుకలలో భాగంగా నాలుగోవ రోజు శ్రీకామాక్షితాయి అమ్మవారు మదు కైటభ వద అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పుణ్యాహవచనం, కలశపూజలు, రాత్రి సామాహిక కుంకుమార్చన, మహానవావరణ పూజ నిర్వ హించారు. శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో కోలాట నృత్య ప్రదర్శన,విద్యుత్ దీపాలంకరణ భక్తులను ఆకట్టు కున్నాయి. భక్తుల సౌకర్యార్థం దర్శనక్యూలైన్లు, ఉచిత వైద్యశిబిరంఏర్పాటు చేశా రు.కార్యక్రమాలను ఆలయ ఇఒఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

## జొన్నవాడ కామాక్షితాయి సేవలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుమార్తె దీపా వెంకట్



బుచ్చి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కుమార్తె దీపా వెంకట్ బుధ వారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి ఆలయ మర్యాదలతో అతిధులకు స్వాగతం పలికారు. అనంతరం అతిధులు ఆలయ ప్రదక్షణం చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు గోత్రనామాలతో శ్రీమల్లికార్జునస్వామి వారికి సహస్ర నామార్చన పూజ, కామాక్షితాయికి అమ్మ వారికి ఖడ్గమాల పూజ శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి అష్టోత్తర శతనామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆలయ ఇఒ అతిధులను శేష వస్త్రంతో సత్కరించి శ్రీవార్ల చిత్రపటం, తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు.

## శ్రీ అన్నపూర్ణ దేవిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు



నెల్లూరు, సెప్టెంబర్ 25 ప్రభా తవార్త విద్య శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు శ్రీఅన్న పూర్ణ అలంకారంలో భక్తులకి దర్శ నమిచ్చారు. మూల వర్లకు స్వీట్స్‌తో అలంకారం గావించారు. దేవస్థానం చైర్మన్ కోటగు రుబ్రహ్మం దేవస్థానం కార్యనిర్వాహక అధ్యక్షులు శేగుషణ్ముఖరావుల పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అ లంకారాలను చూసి తరించారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శివ నృత్య కళా నిలయం ఆధ్వర్యంలో భర్తనాట్యం కూచిపూడి జానప దం సాంస్కృతిక ప్రదర్శనలు వైభవంగా నిర్వహించారు.ఈపూజ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా శ్రీవెంకట ప్రసాద్ రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ వేముల ప్రసాద్ ,సుజాత ,వేముల రామ్మూర్తి, దొరసాని, పబ్బిశెట్టి వెంకటేశ్వర్లు ,శైలజ లు వ్యవహరించారు. దేవస్థానం ప్రధాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాధికారి ఒమ్మిన జనార్ధన్‌రావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మునగా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎంపీ ఆంజనేయులు కమి టీ సభ్యులు రాజా హజరత్‌బాబు, వాయుగుండ్ల బ్రహ్మయ్య, కొల్లిపాకుల సురే ష్‌బాబు, తన్నీరు కిషోర్‌కుమార్, పొడమాల రమేష్, దర్శి వెంకట జయప్రకాష్, చాటకొండ వెంకటేశ్వర్లు, పైడా కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు .

## గ్యాస్ట్రో ఇంటెస్టినల్ ట్యూమర్స్‌పై అవగాహన ,జాగ్రత్తలు



నెల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త -వైద్యం గ్యాస్ట్రో ఇంటెస్టినల్ ట్యూమర్స్ అనేవి మన శరీరంలోని ఆహార నాళం లేదా జీఐ ట్రాక్ట్‌లో ఏర్పడే కణాల అసాధారణ పె రుగుదల, ఇవి పొట్ట, చిన్న పేగు, పెద్ద పేగు, అసోఫాగస్, లివర్, ప్యాంక్రియాస్ వంటి అవయవాలను ప్రభావితం చేస్తాయి. జీఐ ట్యూమర్స్ సాధారణంగా మోనికల్‌గా ఉంటాయి. అంటే కేన్సర్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో సమయానికి గుర్తించడం, చికిత్స చేయించడం అత్యంత ముఖ్యమైంది.

**జీఐ ట్యూమర్స్ రకాలు:** స్టమక్(పొట్ట) కేన్సర్- పొట్టలో ఏర్పడే ట్యూమర్ , అధిక వయస్సులో ఎక్కువగా కనిపిస్తుంది. కొలన్, రెక్టల్ కేన్సర్, పెద్ద పేగు, చివరి పేగులో ఏర్పడే కేన్సర్. ఇసోఫాగియల్ కేన్సర్- ఆహార నాళంలో ఏర్పడే ట్యూమర్. లివర్, ప్యాంక్రియాస్ ట్యూమర్స్- సాధారణంగా గంభీరంగా ఉంటాయి. వ్యాప్తి వేగంగా ఉంటుంది.

**లక్షణాలు:** జీఐ ట్యూమర్స్‌కు సంబంధించిన ప్రధాన లక్షణాలు కడుపునొప్పి, మలబద్ధకం లేదా డయేరియా, అజీర్ణం, బరువు తగ్గడం, అలసట, రక్తం మలంలో లేదా వాంతుల్లో కనిపించడం ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఎందుకంటే ఎర్లీ స్టేట్‌లో గుర్తించడం చికిత్స సఫలతకు కీలకంగా ఉంటుంది.

కారణాలు, రిస్క్ ఫాక్టర్స్: జీనెటిక్ సమస్యలు, అధిక కొవ్వు తక్కువ ఫైబర్ ఉన్న ఆహారం, పొగాకు, ఆల్కహాల్, క్రోనిక్ ఇన్ఫ్లమేషన్ జీఐ ట్యూమర్స్‌కు ప్రధాన కారణాలు.

**నిర్ధారణ:** జీఐ ట్యూమర్స్ గుర్తించడానికి ఎండోస్కోపీ, సీటీ/ ఎంఆర్ఐ స్కాన్లు, బయోప్సీ, బ్లడ్ టెస్టులు చేయబడతాయి. వాటి ఆధారంగా వైద్యులు సరైన చికిత్సా ప్రణాళికను రూపొందిస్తారు.

**చికిత్స:** జీఐ ట్యూమర్స్ చికిత్సలో ప్రధానంగా సర్జరీ, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఆధునిక టార్గెట్, ఇమ్యూనోథెరపీ ఉంటాయి. ట్యూమర్ స్థానం, పరిమాణం, వ్యాప్తి ఆధారంగా వైద్యులు సరైన విధానం నిర్ణయిస్తారు.

**ముందస్తు జాగ్రత్తలు:** ఆరోగ్యకరమైన ఆహారం, విటమిన్లు, ఫైబర్ ఎక్కువగా తీసుకోవడం, పొగాకు, ఆల్కహాల్ తగ్గించడం, జీఐ సమస్యలు కనీసం కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం అత్యంత అవసరం. జీఐ ట్యూమర్స్ గురించి అవగాహన కలిగి ఉండటం, జాగ్రత్తలు తీసుకోవడం, సమయానికి వైద్య సహాయం పొందటం ద్వారా, ఈ వ్యాధి ప్రభావాన్ని తగ్గించవచ్చు. ప్రతివ్యక్తి తన శరీరంపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా జీఐ సమస్యలను ముందే నివారించగలరు.

## పుట్టాదంపతుల సహాకారంతో పోలేరమ్మ ఆలయానికి శంకుస్థాపన



బుచ్చి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని కొట్టాలు గ్రామంలో టిడిపి నేత జొన్నవాడ దేవస్థానం మాజీ ఛైర్మన్ పుటా సుబ్రమణ్యం నాయుడు ,కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ దంపతుల దాతృత్వంతో పోలేరమ్మ గుడి నిర్మాణా నికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వారు గ్రామస్తులతో కలిసి గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పుట్టా సుబ్రమణ్యంనాయుడు,పుట్లా లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతు తమ సొంత నిధులతో పోలేరమ్మ గుడి నిర్మాణం చేపట్టడం సంతోషదాయకంగా ఉందన్నారు. త్వరలోనే గుడి నిర్మాణం పూర్తి చేసి గ్రామోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. పోలేరమ్మ ఆలయం నిర్మాణం చేస్తు గ్రామ ప్రజలందరు ఆతల్లి చల్లని ఆశీస్సులతో క్షేమంగా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కాళీ అలంకారంలో కన్యకా పరమేశ్వరి



కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి శరన్నవరాత్రులు సాంప్రదాయబద్దంగా సాగుతున్నాయి. గురువారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి మాన్యా సపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణం ఘనంగానిర్వహించారు. అమ్మ వారు గురువారం కాళీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గ్రంధి శేషయ్య శెట్టి, ఆదెమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్‌బాబు, మెంటా రమేష్, భక్తులు ఉన్నారు.

## శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారంలో రాజరాజేశ్వరి



కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న రాజరాజేశ్వరీ అమ్మవారి దేవస్తానంలో నవరాత్రి మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్యకులు గూడలి మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ,పల్లకి సేవకార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఉభయ కంలుగా కలికి అనసూయమ్మ, కుమారుడు శ్రీధర్‌రెడ్డి-లక్ష్మీరాజేశ్వరి, కుమార్తె అనూరాధ-చంద్రశేఖర్‌లు వ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి,, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్‌రెడ్డి, ఉన్నారు.

## వైభవంగా చాముండేశ్వరి దేవికి పూజలు



కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాత వార్త : కోవూరులోని బుద్ధి వారి వీది లోవెలసి ఉన్న శ్రీరామలింగ చాముండేశ్వరి మహాదేవి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు.ఈ సందర్భంగాఅమ్మవారు విశేషనవరత్నాల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా జక్కలమహేష్, కోటేశ్వరరావు, నాపా మల్లికార్జునరావు, పడవల నాగేంద్రరావులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పట్టిపల్లి రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి సాంప్రదాయబద్దంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ అధ్యక్షులు పిచ్చిక మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి భువనగిరి మల్లికార్జునరావు,సభ్యులు,భక్తులు ఉన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో నాగవరపమ్మ



కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : కోవూరులో వెలసి యున్న గ్రామదేవత నాగవర పమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రాతఃకాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను ఘనంగా నిర్వహించారు.గురువారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా స్థాని క కన్యకాపరమేశ్వరి దేవస్థానం నుంచి ఆర్యవైశ్యులు సాంప్రదాయబద్దంగా కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. మేళతాళాలు మంగళవాయిద్యాలతో కార్యక్రమం కొనసాగింది. ఆర్యవైశ్య నాయకులు సిహెచ్ నిరంజన్‌రావు,పరిటా మురళీకృష్ణ, పెసల సుబ్బరాయుడు, గుర్రం సుబ్బారావు, కూరపాటి లక్ష్మణ్‌కుమార్,వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన చైర్మన్‌సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్.రమే ష్ బాబు, ఎం.రమేష్‌బాబు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. ఆలయ ఉత్సవ నిర్వహణ కమిటీ అత్తిపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, ఒబ్బారెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్, భక్తులు ఉన్నారు.



## అట్టహాసంగా ప్రారంభమైన వారాహి సిల్క్స్ షోరూం

### ప్రారంభోత్సవంలో సందడిచేసిన సినీ తార మీనాక్షి చౌదరి, ప్రముఖ యాంకర్ సుమ కనకాల





నెల్లూరు, సెప్టెంబరు 25, ప్రభాత వార్త-విద్య : ఫ్యాషన్ వస్త్రాలకు ప్రఖ్యాతి గాంచిన వారాహి సిల్క్స్ షోరూంను గురువారం నెల్లూరు నగరంలోకి మినీ బైపాస్ రోడ్ బెజవాడ గోపాలరెడ్డి సర్కిల్ సమీపంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈనూతన షోరూంనిప్రముఖ సినీతార మీనాక్షి చౌదరి,ప్రముఖ యాంకర్ సుమ కన కాల వారాహి సిల్క్స్ నిర్వాహకులతో కలిసి జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈ సందర్భంగా సినీనటి మీనాక్షి చౌదరి యాంకర్ సుమ కనకాల లు మాట్లాడుతూ సాంప్రదాయ వస్త్రా లకు ఫ్యాషన్ వస్త్రాలకు పెట్టింది పేరు వారాహి సిల్క్స్ అని సామాన్య ప్రజల కు కూడా అందుబాటులో ఉండే విధం గా అన్ని రకాల ఫ్యాషన్ శారీస్ డిజైన్ శారీస్ కంచి పట్టుచీరలు అందిస్తున్నరని తెలిపారు . ఇప్పటికే పలు బ్రాంచ్లతో విజయవంతంగా వారాహి సిల్క్స్‌ను ప్రజలకు అందుబాటులో తీసుకోనివచ్చారన్నారు .అనంతరం వారాహి సిల్క్స్ మేనేజింగ్ డైరెక్టర్లు మణిదీప్ ఏచూరి,డాక్టర్ స్పందన లు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో తమ 3వ షోరూం ద్వారా ఖాతాదారులకు అత్యంత సౌకర్యంగా షాపింగ్ చేయుటలో కొత్త అనుభూతిని పొందే విధంగా సువిశాలమైన భవనంలో అత్యంత వైభవంగా ప్రారంభించడం జరిగిందన్నారు.రాబోయేదసరా,దీపావళి వివాహాది వేడుకలకు ఖాతాదా రులకు కావలసిన అన్ని రకాల సంప్ర దాయత ఆధునికత మేళవించిన విస్తృత శ్రేణి వస్త్ర సంపదను షోరూమ్ నందు అందుబాటులో ఉంచామన్నారు. సాంప్రదాయత నిండిన సౌందర్య వస్త్రాలకు తమ షోరూమ్ పెట్టింది పేరు అన్నారు షోరూం ప్రారంభోత్సవ, దసరా పండుగ సందర్భంగా ఖాతాదారులకు అమూల్యమైన ఆఫర్లను అందిస్తున్నామని వారు పేర్కొన్నారు. పది వేల రూపాయల కొనుగోలు పైన 22 క్యారెట్ బంగారు నాణెం అందిస్తున్నామని, ఈ ఆఫర్ నేటి నుంచి అక్టోబర్ 5వ వరకు మాత్రమే అందు బాటులో ఉంటుందనారు . తమ షోరూమ్ నందు అత్యంత నాణ్యమైన వస్త్రాలను ఆకర్షణీయమైన ధరలకే అందిస్తామని అన్ని రకాల వేడుకలకు పండుగలకు కావలసిన పట్టుచీరలు దగ్గర నుంచి కాటన్ చీరలు వరకు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు సినీ నటి మీనాక్షి చౌదరి యాంకర్ సుమ కన కాలలతో అభిమానులు ఫోటోలు దిగేం దుకు ఉత్సాహం చూపించారు. ఈ కా ర్యక్రమంలో

## కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టుల్లో ఫస్ట్.. అభివృద్ధి, సంక్షేమంలో లాస్ట్



కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తే ప్రశాంతంగా ఉన్న ఈ జిల్లాకు ప్రస్తుతం ఏమైంది అని అర్థం కావడంలేదని వైసీపీ సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరులోని మండల వైసీపీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వైసీపీ కన్వీనర్లు, సీనియర్ పార్టీ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంస్థల సభ్యులచే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ రాజకీయ కక్షలు పెట్టుకుని కేవలం ప్రతిపక్ష పార్టీ అయిన వైసీపీ పార్టీని టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారన్నారు. ఒక ఎస్సీ నాయకుడు జిల్లా స్థాయిలో ఎదుగుదలను చూసి ఓర్వలేక అప్పుడెప్పుడో జరిగిన కేసులను వెలికి తీసి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చలపతిరావును అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో 16 నెలల పాలనలో రైతులు కానీ, ఉద్యోగస్తులు కానీ, విద్యార్థులు కానీ ఎవరూ సంతోషంగా లేరన్నారు. ముఖ్యంగా ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు అన్ని విధాల నష్టపోతున్నారన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక అయినకాడికి అమ్ముకునే పరిస్థితికి రైతులు వచ్చారన్నారు. కేవలం ఇటువంటి సమస్యలను పక్కదోవ పట్టించేందుకే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజాస్వామ్యానికే విరుద్ధమన్నారు. ప్రజలు అధికారం ఇచ్చారు కదా అని తమ ఇష్టానుసారంగా పనిచేయడం పాలకులకు సరికాదన్నారు. ఎప్పటికీ రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం అధికారంలో ఉండదనే విషయాన్ని కూటమి నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడే పరిస్థితి లేదని, వాటిని ధైర్యంగా ఎదుర్కొనేందుకు వైసీపీ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానుకుని కోవూరు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం పాలకులు పాటుపడాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టేపాటి నరేంద్ర, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, ఐదు మండలాల కన్వీనర్లు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, మావులూరు శ్రీనివాసులు, చిమటా శేషగిరిరావు, కాటంరెడ్డి నవీన కుమార్‌రెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆదిపరెడ్డి, విజయసేనారెడ్డి, చిరంజీవి, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## మూడు ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ లేగుంటపాడులో ఇదీ సంగతి



కోవూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : రైతుల పొలాల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లపై గుర్తు తెలియని దొంగలు దృష్టి సారించారు. ఈ మేరకు బుధవారం రాత్రి కోవూరు మండలం లేగుంటపాడు పంచాయతీ పరిధిలోని పొలాల్లో ఉన్న మూడు ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తు తెలియని దొంగలు వైర్ కట్ చేసి ట్రా న్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులో ఉన్న రాగి తీగను అపహించుకు పోయా రు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న ఇనమడుగు ట్రాన్స్‌కో ఏఈ రమేష్, విద్యుత్ సిబ్బంది కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మొత్తం 3 ట్రాన్స్‌ఫార్మర్లు.. అందులో ఒకటి 25 కెడబ్ల్యూ, రెండు 16 కె డబ్ల్యూ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైనట్లు ఈ మేరకు ఫిర్యాదులో పేర్కొన్నారు.



## మాగుంట పార్వతమ్మకు ఘన నివాళులు



కావలి, సెప్టెంబరు25ప్రభాతవార్త కావలి మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ ప్రధమ వర్ధంతిని గురువారం కావలి టిడిపి కార్యలయంలో లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాగుంట కుటుంబం రాజకీయాలకు కొత్త దిశ చూపిన కుటుంబమని తెలిపారు. రాజకీయాలు అంటే పదవులు కాదు, సేవ అనే భావనను ప్రజల్లో నాటిన అరుదైన వ్యక్తిత్వం మాగుంట కుటుంబానిదని తెలిపారు. కావలి నియోజకవర్గం ప్రజల అభివృద్ది కోసం వారు చేసిన కృషి ఎప్పటికి మరువలేనిదన్నారు. మాగుంట పార్వతమ్మ అశాయలు, విలువలు ఈ రోజుకి కూడా మనకు మార్గదర్శకాలని, ప్రజల పక్షాన నిలబడి, వారి కోసం సేవ చేయడమే నిజమైన రాజకీయమని ఆమె నిరూపించారాన్నరు. ఇటీవల కావలి ఎమ్మెల్యే ట్రంక్ రోడ్డును మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డుగా నామకరణం చేయడం ఆమె సేవలకు గుర్తింపుగా నిలుస్తుందన్నారు. మాగుంట కుటుంబం పార్టీలకు అతీతంగా అందరికి అండగా నిలిచిందని, ఎవరైనా సహాయం కోసం వచ్చినప్పుడు వెనక్కి తగ్గకుండా ముందడుగు వేసిందని గుర్తు చేశారు. ఎన్నికల వరకు మాత్రమే కాకుండా ఎన్నికల తరువాత కూడా సేవే పరమార్ధమని నిరూపించిన అరుదైన రాజకీ య కుటుంబం మాగుంట కుటుంబమని తెలిపారు. వారి వారసత్వాన్ని కొనసా గించడం మనందరి భాద్యత అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికోండ కిశోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూ రావు, కావలి నియోజకవర్గం లిగల్ సెల్ ఆధ్యక్షుడు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, టిడిపి పట్టణ ఆధ్యక్షురాలు హర్షియాబేగం,టిడిపి నాయకులు జెనిగర్ల మహేంద్ర యాదవ్, దావులూరు దేవకుమార్, వల్లేరు కిరణ్‌కుమార్,సన్నిబోయినకమల్ తదితరులున్నారు.

## డీబీఎస్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



కావలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడారు. ఫ్రెషర్స్ డే అనేది కళాశాలలు, పాఠశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థులను స్వాగతించడానికి, వారి ప్రతిభను ప్రదర్శించడానికి, కొత్త స్నేహితులను చేసుకోవడానికి మరియు సంస్థలో ఒకరిగా భావించడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం అన్నారు. ఈ వేడుకలలో సాంస్కృతిక ప్రదర్శనలు, స్వాగత ప్రసంగాలు, మరియు విద్యార్థిని విద్యార్థులు కలిసి సమయాన్ని ఆస్వాదించేందుకు అనువైన వాతావరణం ఉంటుందన్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడారు ఫ్రెషర్స్ డే అనేది ఈ రోజున, కొత్త విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదిక లభిస్తుందనీ మరియు వారు కళాశాల జీవితంలోని సవాళ్లను అర్థం చేసుకొని, కళాశాల కుటుంబంలో భాగమవుతారనీ తెలియజేశారు కళాశాల అడ్మిషన్స్ ఆఫీసర్ జి.రమేష్ బాబు , డిప్లమా ప్రిన్సిపాల్ ఆర్ వి రమణయ్య , కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి శివసాగర్ కుమార్, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకాత్యాయని అలంకారంలో శ్రీ కామాక్షిదేవి



సంగం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త మండ లకేంద్రమైన సంగంలోని సంగమేశ్వరస్వామి ఆల యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగోరోజు శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయకర్తలుగా మునగపాటి వెంగయ్య ,హైమావతమ్మ వ్యవహారించారు.